

మల్లాపూర్‌లో కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి



జక్రాన్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండల వ్యవసాయాధికారి దేవిక

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్/ వేల్పూర్/ రుద్రూర్/ కోటగిరి/ జక్రాన్‌పల్లి/ అక్టోబర్ 27 : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు జోరందుకున్నాయి. వివిధ మండలాలు, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను అధికారులు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు ఏ- గ్రేడ్ రకానికి రూ.2,203, బీ-గ్రేడ్ రకానికి రూ.2,183 మద్దతు ధర అందజేస్తున్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలోని మల్లాపూర్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, డీసీవో సింహాచలం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్‌వో చంద్రశేఖర్, డీఎం జగదీశ్, తహసీల్దార్ వెంకట్రావు, సీఈవో నాగరాజు పాల్గొన్నారు.

రూరల్ మండలంలోని పాల్దా సొసైటీ పరిధిలో ఉన్న ఆకులకొండూర్, పాల్దా, తిర్మన్‌పల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్, సొసైటీ సీఈవో రాకేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవోలు జ్ఞానేశ్వర్ రెడ్డి, రమాకాంత్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలోని మోతె గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీవో మధుసూదన్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో కమలాకర్, డీపీఎం సాయిలు, సీసీ ఏడేలి రవి, గ్రామసంఘం అధ్యక్షురాలు, వీవోఏలు పాల్గొన్నారు. మోస్రా మండలంలోని గోవూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి ప్రశాంత్, కార్యదర్శి శేఖర్ ప్రారంభించారు.

రుద్రూర్ మండలంలోని రాయకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి గంగారాం, రైతులు పాల్గొన్నారు.

కోటగిరి మండలకేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ ప్రభాకర్, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో గిర్దావర్ సయ్యద్, విండో సీఈవో సాయిలు, విఠల్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారిణి దేవిక ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మానందం, గంగారెడ్డి, ఏఈవోలు వెంకటేశ్, భాస్కర్, సీఈవో తిరుపతిరెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో, సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో రామడుగు, మైలారం, సిరికొండ, న్యావనంది, చిన్నవాల్గోట్‌లో, ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో రామడుగులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మహ్మద్ అలీ, మండల వ్యవసాయాధికారి వెంకటేశ్, మహిళా సమాఖ్య సీసీ నర్సింగ్ పాల్గొన్నారు.

# యువకులకు స్లో బైక్ రేస్ పోటీలు

## ప్రతిభ చూపిన వారికి బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, అక్టోబర్ 27 : జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌లో శుక్రవారం రాత్రి దసరా, బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా టీమ్ ప్రతినిధి నూతికాడి భోజ నారాయణ యువకులకు స్లో బైక్ రేస్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన కళ్లెం భాస్కర్‌కి షీల్డ్‌తో పాటు రూ.2 వేల నగదు, ద్వితీయస్థానంలో నిలిచిన బొల్లం జయ్‌కి షీల్డ్‌తో పాటు వెయ్యి రూపాయల నగదును రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి అందజేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ టీమ్ ప్రతినిధి భోజ నారాయణ, సర్పంచ్ చేతనా విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయిక రాజు, ఎంపీటీసీ జయా గిరిధర్‌గౌడ్, వీడీసీ ఆధ్వర్యంలో వివిధ పూలతో అందంగా బతుకమ్మలను పేర్చిన ఇద్దరిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ప్రథమస్థానంలో నిలిచిన వారికి జ్ఞాపికతోపాటు రూ. 2 వేల నగదు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి జ్ఞాపికతో పాటు వెయ్యి రూపాయల నగదు అందజేశారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, జక్రాన్‌పల్లి జడ్పీటీసీ తనూజా శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ పాల్గొన్నారు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Emmadi Haribabu S/o Vishvanatham,** Age 45 Yrs, Occ:Business, R/o H.No.11-1-555, Chandrashekar Colony, Kanteshwar Nizamabad mortgage of the schedule referred property of **Emmadi Premala.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property..

Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing RCC roofed house bearing Mpl.No.11-1-555 (New) (Old No.11-1- 9/76/2) Assessment No.1046032347 in ward No.11, Block No.1 situated at Chandra Shekar Colony (Kanteshwar), Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, Regn.Sub Dist Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Doct No.4278/1992 Dt.12.10.1992, SRO Nizamabad]. Total area 98.00 Sq.Yds or 81.93 Sq.Mtrs Plinth area RCC Roofed 849.62 Sq.fts

**Bounded by :North :** 60'-0" wide road, **South**: House of Rama Swamy **East:** Shed of Rajaiah **West :** Open plot of Kishan

**Date:27-10-2023**

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

వేల్పూర్, అక్టోబర్ 27: మండలంలోని లక్కోరలో మండల కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరవుతారని, మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

**బాల్కొండలో..**

బాల్కొండ, అక్టోబర్ 27: బీఆర్ఎస్ మండల కార్యకర్తల సమావేశం శనివారం స్థానిక మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించనున్నట్లు పార్టీ మండల నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Smt Pragna Gilakara** W/o Adithya Gilakara, Age 29 Yrs, Occ:Business, R/o H.No.7-4-105, Kumargally, Nizamabad (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(4) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the Part of Open Plot No.50 (towards Southern side) lies in Sy Nos.306/A , 306/E, 306/EE, 306/O, 307/A, 307/AA, 307/AE, 316/E, 316/EE, 316/AE, 316/AEE & 316/O of Nadipally Village shivar C.No. 475/2012/ HRO/ H1, confirmed L.P.No. 44/2012/HRO/H1, Ref. No.228/12/b5-(Pts) Dtd.10.05.2012 admeasuring 108.33 Sq.Yds or 90.57 Sq.Mtrs situated at Nadipally village, Dichpally (M), Nizamabad (Dist), within the limits Gram Panchayat Nadipally, Regn.Sub.Dist Nizamabad Rural and Regn.Dist.Nizamabad [Subject matter of the Regd.Gift Deed Doct No. 9146/2023 Dt.18.10.2023 SRO Nizamabad Rural]. **AS BOUNDED BY:NORTH** :: Part of Plot No.50, **SOUTH::** Plot No.49, **EAST::** 33'-0" wide road, **WEST ::** Plot No.51

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.



బోనాల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

# కేశాపూర్‌లో బోనాల పండుగ

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 27 : మండలంలోని కేశాపూర్‌లో మహాలక్ష్మి బోనాల పండుగను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ బోనాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లె వనితా సుభాష్, వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 27 : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల -పడకల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయుర్వేదంపై ప్రజలకు డాక్టర్ లలిత అవగాహన కల్పించారు. పలు రోగాలకు సంబంధించిన పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లతా దేవరాజ్, ఎంపీటీసీ పోతే రాజు, కార్యదర్శి హరీశ్, ఫార్మాసిస్ట్ వరలక్ష్మి, నవనీత, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో కుంకుమార్చన



పూజలు చేస్తున్న కమాండెంట్ రాంప్రకాశ్ దంపతులు

డిచ్‌పల్లి, అక్టోబర్ 27 : మండలకేంద్రంలోని ఏడో బెటాలియన్‌లో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆరాధన, నిత్యహవనం, బలిహరణం, వసంతోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీ సేవల, నిత్యహవనం, హారతి, తీర్థప్రసాద వితరణ, రాత్రి సామూహిక శ్రీలక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన, గరుడసేవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. బచ్చు గంగామణి -రాములు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కమాండెంట్ రాంప్రకాశ్ దంపతులు ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు.

## జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, అక్టోబర్ 27: నిజామాబాద్ జిల్లా రూరల్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, బాస్కెట్‌బాల్, క్రికెట్, హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు రూరల్ గేమ్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు 8919833851, 9014581059 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, అక్టోబర్ 27 : మండలంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర-2)లో నిజామాబాద్ జేఎల్ కెమిస్ట్రీ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్వేత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ కెమిస్ట్రీ, బీఈడీ చేసిన వారు అర్హులని ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లతో ఈనెల 29వ తేదీలోగా కంఠేశ్వర్ బైపాస్‌లోని ఓల్డ్ శ్రీమేథ బిల్డింగ్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## విద్యార్థులకు స్కూల్ కిట్స్ అందజేత

ఆర్మూర్, అక్టోబర్27: సర్వీస్ నౌ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారు స్థాపించిన యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆర్మూర్ ఎంఈవో, హెచ్ఎం రాజగంగారామ్ శుక్రవారం స్కూల్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రోజా, స్వరూప, హరీశ్, ఉపాధ్యాయులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరస్వామి జాతర ప్రారంభం

నందిపేట్, అక్టోబర్ 27: డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామివారి విగ్రహాల ఊరేగింపు, కల్యాణం నిర్వహించారు. 28న అమ్మవారి బోనాలు, 29న అన్నదానం, రథోత్సవం, 30న స్వామివారికి నైవేద్యాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, 31న స్వామివారి నాగవెల్లి, పల్లకిసేవ, అన్నపూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## నేడు మధ్యాహ్నం నుంచి ఆలయం మూసివేత

భీమ్‌గల్, అక్టోబర్ 26: మండలంలోని పుణ్యక్షేత్రం లింబాద్రి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయాన్ని చంద్ర గ్రహణం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మూసి ఉంచుతామని ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం సంప్రోక్షణ చేసి భక్తుల దర్శనం కోసం అనుమతిస్తామన పేర్కొన్నారు.

## ఆలూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

ఆర్మూర్, అక్టోబర్27: ఆలూర్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని (వీడీసీ) శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్మేల మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎత్తిన భోజన్న, మర్కంటి గంగాధర్, కోశాధికారులుగా దుగ్గి మధు, గుండ మల్లేశ్, కార్యదర్శిగా తిర్మన్‌పల్లి రాకేశ్, సంయుక్త కార్యదర్శులుగా రేగుళ్ల రజనీకాంత్, నవతే గంగాధర్, వినోద్ ఎన్నికయ్యారు.